నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

బుధవారం 15, నవంబర్ 2023 పేజీలు: 04



## ఏసీ గదుల్లో ఉండేటోళ్లు కావాల్నా..



# మీతో ఉండే దయన్న కావాల్నా..

## ప్రజలు ఆలోచన చేయాలి: ఎర్రబెల్లి

తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 14:

**సీఎం కేసీఆర్ దయ,** మీ ఆశీర్వాదంతో పాలకుర్తి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశాను. మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని పాలకుర్తి నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఎర్ర బెల్లి దయాకర్ రావు అన్నారు. మంగళవారం పాలకుర్తి నియోజక వర్గం తొర్రూర్ లో నిర్వహించిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వద సభ లో సీఎం కేసీఆర్‌తో కలిసి పాల్గొన్నారు. సీఎం కేసీఆర్ దయ,మీ ఆశీర్వా దంతో పాలకుర్తి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశాను. మరో సారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మంగళవారం తొర్రూర్ లో నిర్వ హించిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వద సభ లో సీఎం కేసీఆర్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడు తూ.. నన్ను మంత్రిగా చూడకుండా దయన్న మిగతా 2లో..





## ఆరు నూరైనా.. ఆరు గ్యారెంటీలు

# అమలు చేస్తాం

### ఎల్‌బీ నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మధుయాష్కీ గౌడ్



హైదరాబాద్/ (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబరు 14:

**కొత్తపేట డివిజన్‌లో** మధు యాష్కీ గౌడ్ పాదయాత్ర రాజీవ్ గాంధీ నగర్ మసీదు నుండి శ్రీనివాస కాలనీ, ఆర్టీసీ కాలనీ మీదుగా శివాలయం వద్ద ముగిసింది. పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధు యాష్కీ గారు మాట్లాడుతూ, తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేసి, పార్టీ మారిన దొంగ ను, ఫిరాయింపు దారుడిని ఓడగొట్టాల్సిన అవసరం ఉంది. మిగతా 3లో..

## ముచ్చటగా మూడోసారి గెలుపు కోసం



# గ్రామాల్లో విస్తృత ప్రచారం

- చారగొండలో గువ్వలకు ప్రజాదరణ
- ఆశీర్వదించి ఓటు వేసి గెలిపించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా.. 3
- విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

## కాంగ్రెస్‌కి ఒక్క అవకాశం

# ఇవ్వండి: యశస్వినీరెడ్డి

3వ పేజీలో..



# ఏసీ గదుల్లో ఉండేవాళ్లు కావాలో.. మీతో ఉండే దయన్న కావాల్నా..?





(మొదటిపేజీ తరువాయి..)

అంటూ మీ మనిషిగా చూసుకున్నారు. మీరిచ్చిన బలంతో పోటీపడి నియోజకవర్గంలో అభివృద్ధి చేశానన్నారు. కరోనా సమయంలో ఎవరైనా అక్కరకొచ్చారా? అని ప్రశ్నించారు. నేను ప్రాణాలకు తెగించి ప్రజలను కాపాడుకున్నాను. అంబులెన్సులు, నిత్యావసర సరకులు అందించాను. రెండు వేల మందిని బతికించానన్నారు. మీ కండ్ల ముందు ఉంటా. ఇంటి ముందర ఉంట. ఏ రాత్రి కష్టం వచ్చినా మీకు తోడుగా ఉంటానని హామీనిచ్చారు.

ఏసీ గదుల్లో ఉండేవాల్లో కావాలో మీతో ఉండే ఎండల తిరిగే దయన్న కావాలో ప్రజలు తేల్చుకోవాలన్నారు. ఎర్రబెల్లి ట్రస్టు ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాను. సంగెం టెక్స్‌టైల్స్ పార్కులో ఉద్యోగాలు ఇప్పించేందుకు శిక్షణ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. అలాగే నూటయాభై గ్రామాలకు నీళ్లు ఇచ్చాం. మరో ఇరవై గ్రామాలకు నీరందిస్తాం. మరిన్ని డబుల్ ఇండ్లు కట్టిస్తామని చెప్పారు. పాలకుర్తి సోమేశ్వర స్వామి ఆలయాన్ని, వల్మిడి ఆలయాన్ని, సన్నూరు వేంకటేశ్వర స్వామి ఎంతో అభివృద్ధి చేశాం. పాలకుర్తిలో ఇంజినీరింగ్ కాలేజీ ఏర్పాటు చేయాలని సీఎం కేసీఆర్ విజ్ఞప్తి చేశారు. అలాగే సంచార జాతులకు గుర్తింపు కార్డులు ఇప్పించాలన్నారు. మరిన్ని అభివృద్ధి పనులు చేసేందుకు కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలన్నారు.

బీఆర్ఎస్ గెలిస్తే రైతుబంధు రూ.16 వేలు అయితది.. కాంగ్రెస్ గెలిస్తే ఉన్నది మాయమైతది: సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును పాలకుర్తి నియోజకవర్గంలో గెలిపిస్తే రైతుబంధు రూ.16 వేలు అయితదని, కాంగ్రెస్ పార్టీ గెలిస్తే ఉన్నది గూడా పోతదని ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పారు.అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పాలకుర్తిలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం మాట్లాడారు. బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును పాలకుర్తి నియోజకవర్గంలో గెలిపిస్తే రైతుబంధు రూ.16 వేలు అయితదని, కాంగ్రెస్ పార్టీ గెలిస్తే ఉన్నది గూడా పోతదని ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పాలకుర్తిలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ తీసుకొచ్చిన ప్రజాసంక్షేమ పథకాలన్నీ అక్కర్లేదని, తాము అధికారంలోకి రాగానే వాటిని తీసేస్తమని కాంగ్రెసోళ్లు చెబుతున్నరని, కాబట్టి ప్రజలు బాగా ఆలోచించి ఓటు వేయాలని సీఎం కేసీఆర్ కోరారు. 'మేం రైతులకు 24 గంటల కరెంటు ఇస్తున్నం. రైతుబంధు ఇస్తున్నం. రైతుబీమా ఇస్తున్నం. కాంగ్రెస్ నాయకులేమో నోటికొచ్చింది మాట్లాడుతున్నరు. పీసీసీ మాజీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్‌రెడ్డి కేసీఆర్‌కు ఏం పనిలేదు, ప్రజల సొమ్మును రైతుబంధు పేరుతోటి దుబారా చేస్తున్నడు అంటున్నడు. రైతుబంధు నిజంగా దుబారానేనా..? కాదు గదా..? రైతుబంధు ఉండాల్నంటే మరె ఏంజెయ్యాలె..? పాలకుర్తిల ఎర్రబెల్లి దయాకర్‌రావును గెలిపించాలి. ఇక్కడ దయాకర్‌రావు గెలిస్తే రైతుబంధు రూ.16 వేలు అయితది. కాంగ్రెస్ గెలిస్తే ఉన్నది గూడా మాయమైతది' అని సీఎం అన్నారు.

## 10 హెచ్‌పీ మోటార్లు వీని అయ్యకొంటడా..?

పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కేసీఆర్‌కు ఏం పనిలేదు. 24 గంటల కరెంటు ఇచ్చి వృథా చేస్తున్నడు. మూడు గంటల కరెంటు చాలు అంటున్నడు. రైతులు 10 హెచ్‌పీ మోటర్ పెట్టుకుంటే చాలు గంటకు ఎకరం పారుతది అంటున్నడు. మూడు గంటలు ఇస్తే మూడెకరాలు పారుతది అని చెప్తున్నడు. మరె రైతుల దగ్గర 10 హెచ్‌పీ మోటార్లు ఉంటయా..? ఉండేది 3 హెచ్‌పీ, 5 హెచ్‌పీ మోటార్లు. రాష్ట్రంల మొత్తం 33 లక్షల మోటార్లు ఉన్నయ్. మరె 33 లక్షల 10 హెచ్‌పీ మోటార్లు ఎవడు కొనాలె..? వీని అయ్య కొంటడా..? 10 హెచ్‌పీ మోటార్లు గుంజుడు వెడితే బోరు పొక్కలల్ల నీళ్లుంటయా..? అందుకే ఎన్నికలు వచ్చినప్పుడు ఆగమాగమై ఓట్లేయొద్దు. మంది మాటలు పట్టుకుని మార్మానం బోతే మళ్లొచ్చేసరికి ఇళ్లు గాల్తది. మేం ఆరు చందమామలు తెస్తం, మేం ఏడు సూర్యుళ్లను తెస్తం అని తియ్యమాటలు చెప్పేటోళ్లను నమ్మి ఓటెయ్యొద్దు' అని సీఎం సూచించారు.

## గిరిజనబంధు అమలు చేస్తాం: సీఎం కేసీఆర్

దళిత బంధు మాదిరిగానే గిరిజన బంధు తప్పకుండా అమలు చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. పాలకుర్తి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు.. తెలంగాణ రాక ముందు ఈ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ 50 ఏండ్లు పాలించింది. నాకన్న దొడ్డుగా, ఎత్తుగా ఉన్నవారు ముఖ్యమంత్రులు అయ్యారు. పెద్ద పెద్ద మాటలు మాట్లాడితే సరిపోదు. కనీసం మంచినీళ్లు ఎందుకు ఇవ్వలేదు. కృష్ణా, గోదావరి నదుల మధ్య ఉన్న ఈ భూభాగానికి మంచినీళ్లు ఇచ్చిన పాపాన పోలేదు. లంబాడీ బిడ్డలు మా తండాలో మా రాజ్యం కావాలంటే పట్టించుకోలేదు. ఈ నియోజకవర్గంలో 49 తండాలను పంచాయతీలుగా ఏర్పాటు చేశాం. అదే విధంగా గిరిజన రిజర్వేషన్లు 10 శాతం పెంచుకున్నాం. దళితబంధు మాదిరిగానే గిరిజన బిడ్డలు కూడా భూమి, ఉద్యోగం లేకుండా ఉంటే వారికి కూడా గిరిజన బంధు ఇస్తామని చెప్పాం. తప్పకుండా అమలు చేస్తాం. ఇవాళ దళిత సమాజం బిడ్డలు ఆలోచించాలి. ఎవ్వడన్న ఈ దేశంలో ఏ ప్రధాని అయినా, ముఖ్యమంత్రి అయినా, ఏ పార్టీ అయినా దళితుల గురించి ఆలోచించారా? దళితులను ఓటు బ్యాంకుగా వాడుకున్నారు. దళితబంధు పథకాన్ని పుట్టించిందే కేసీఆర్. విడతల వారీగా మీ అందరికి దళితబంధు వస్తుందని కేసీఆర్ తెలిపారు. పాలకుర్తికి ఇంజినీరింగ్ కాలేజీ ఉరికి ఉరికి వస్తది. గ్రామానికి 100 నుంచి 150 ఇండ్లు మొదటి రెండేండ్లలో మంజూరు చేస్తాం. అన్ని వాగుల మీద చెక్‌డ్యాంలు కట్టారు. భూగర్భ జలాలు పెరిగాయి. కాంగ్రెస్ పాలనలో చివరకు పశువులకు గడ్డి లేకపోతే కబేళాలకు అమ్ముకున్న పరిస్థితి. మంచినీళ్లు, సాగునీళ్లకు ఇబ్బందులు. కరెంట్ కష్టాలు ఉండే. రాత్రిపూట బావుల వద్దకు రైతులు వెళ్తే పాములు కరిచి చచ్చిపోవుడు. ఆ బాధలన్నీ పోయాయి. ఇప్పుడిప్పుడే ముఖం తెలివి అయితా ఉన్నాం. ఈ ముఖం తెలివయ్యే తెలంగాణ మరింత తెలివికి రావాలి. మళ్లీ వెనక్కి పోవద్దు అని కేసీఆర్ పేర్కొన్నారు.

పాలకుర్తిలో ఏం జరుగుతుందో తెలుసు నాకు.. అమెరికా నుంచి విమానంలో వచ్చి ఐదు రోజు మురిపించేటోడు మనకు కిరీటం పెడుతారా..? టోపీ పెట్టి మళ్లీ విమానం ఎక్కుతారు. పొద్దున్నుంచి రాత్రి వరకు మీ మధ్యలో ఉండే వ్యక్తి ఎర్రబెల్లి దయాకర్ రావు. బీఆర్ఎస్ గవర్నమెంటే వస్తుంది. 30న యువకులు దయచేసి ప్రతి ఒక్క ఓటు పోల్ చేయించాలి. ఇది పోరాటాల పురిటి గడ్డ.. దైవభక్తి ఉన్న గడ్డ, పోతన పుట్టిన గడ్డ, బందగీ, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ పుట్టిన గడ్డ పాలకుర్తి గడ్డ.. మీరంతా పోరాటానికి వారసులు. ఎర్రబెల్లి దయాకర్ రావును భారీ మెజార్టీతో గెలిపించాలి అని కేసీఆర్ కోరారు.

## ప్రలోభాలకు గుర్రై ఓటు వేయొద్దు.. ఐదేండ్లు శిక్ష అనుభవించాల్సి వస్తది : సీఎం కేసీఆర్..

ప్రజాస్వామ్యంలో ఒకే ఒక్క ఆయుధం ఓటు.. అది మీ తలరాతను మారుస్తది అని ముఖ్యమంత్రి కేసీఆర్ తెలిపారు. మంచి అభ్యర్థులకు ఓటు వేయకపోతే వచ్చే ఐదేండ్లు శిక్ష అనుభవించాల్సి వస్తది. మనం వేసే ఓటు మన రాష్ట్రం, నియోజకవర్గం, కుటుంబం యొక్క భవిష్యత్‌ను నిర్ణయిస్తుంది. ఆలవోకగా, నాలుగు డబ్బులు, రెండు సీసాలు ఇచ్చిండని ప్రలోభాలకు గుర్రై ఓటు వేయొద్దు. గ్రామాల్లో, పట్టణాల్లో ప్రజలు కూర్చుని చర్చించి ఓట్లు వేసినప్పుడే ప్రజలు గెలుస్తారు. అప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం వచ్చినట్లు అని కేసీఆర్ పేర్కొన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు గడుస్తుంది. కానీ ఈ దేశంలో ప్రజాస్వామ్య ప్రక్రియలో రావాల్సినంత పరిణితి రాలేదు. ఎలక్షన్లు అనగానే సీటీలు, డప్పులు, అబద్దాలు, అభాండాలు, ఆరోపణలు, గోల్ మాల్, పిచ్చి పిచ్చి కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఎలక్షన్లు చాలాసార్లు వచ్చాయి. చాల మందిని గెలిపించారు. ఇక ఈ 30న ఓట్లు పడుతాయి. 3న లెక్కిస్తారు. అక్కడికి కథ అయిపోతది. ఎన్నికలు వచ్చినప్పుడు పార్టీకి ఒకరు నిలబడుతారు. తప్పకుండా మీరు నిలబడ్డ వ్యక్తుల మంచి చెడ్డా, వాళ్ల ఆలోచన, ఏం పనులు చేస్తారు అని ఆలోచించాలి. అభ్యర్థుల గుణగణాలు చూడాలి. వీటన్నింటి కంటే ముఖ్యమైంది ఒకటి ఉంటది. ఓట్ల కౌంటింగ్ కాగానే అయిపోదు. ఇక్కడ గెలిచే అభ్యర్థి యొక్క రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడుతుంది. ఆ ప్రభుత్వం మంచిదైతే వచ్చే ఐదేండ్లు మంచి జరుగుతది. మంచి ప్రభుత్వం ఏర్పడకపోతే.. ఆగమైపోతం అని కేసీఆర్ అన్నారు. అభ్యర్థుల గురించి మాత్రమే కాదు.. వారి వెనుకున్న పార్టీల గురించి ఆలోచించాలి. నడవడిక చూడాలి. వారికి అధికారం ఇస్తే ఏం చేశారు..? ఏం చేస్తారు..? అనేది చూడాలి. బీఆర్ఎస్ మీ కండ్ల ముందరనే పుట్టిన పార్టీ. తెలంగాణ హక్కులు, ప్రజలను కాపాడడం కోసం పుట్టింది. కాంగ్రెస్, బీజేపీ చరిత్ర మీకు తెలుసు. ఈ పదేండ్లు బీఆర్ఎస్ ఏం చేసింది. గతంలో అధికారంలో ఉండి 50 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ ఏం చేసిందనేది విచారించాలి అని కేసీఆర్ సూచించారు. పదేండ్ల నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వం ఉంది. ఈ పదేండ్లలో పాలకుర్తిలో ఎంతో మార్పు వచ్చింది. పాలకుర్తి నుంచి వేలాది మంది వలస పోయారు. ఇప్పుడు వేరే రాష్ట్రం నుంచి వచ్చి వరినాట్లు వేస్తున్నారు. ఇవన్నీ బేరీజు వేయాలి. కాంగ్రెస్ ఎందుకు ఈ పని చేయలేదు. ఉద్యమ సమయంలో చాలాసార్లు పాలకుర్తికి వచ్చాను. నాడు ఎస్సారెస్పీ కాల్వల్లో గడ్డి చెట్లు మొలిచి కూలిపోయి ఉండే. నీళ్లు వస్తాయనే ఆశ లేకుండే. దేవాదుల పూర్తి చేసి కాళేశ్వరం కట్టి నీళ్లు తీసుకువస్తే ఇవాళ లక్షా 30 వేల ఎకరాలకు నీళ్లు పారుతున్నాయి. మంచిగా బతుకుతున్నారు అని కేసీఆర్ తెలిపారు. పాలకుర్తికి పట్టిన శని దయాకర్ రావు అని మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ నెమురుగొమ్ముల ప్రవీణ్ రావు విమర్శించారు. ఆయన్ను ఓడించాలంటే ప్రజలందరూ కాంగ్రెస్ ఓటేయాలని కోరారు. కాంగ్రెస్ కార్యకర్తలకు భయభ్రాంతులకు గురి చేసిన బీఆర్ఎస్ నేతలకు ఎవరు భయపడాల్సిన అవసరం లేదన్నారు. కార్యకర్తలను వేధిస్తే తగిన గుణపాఠం చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో నిరంజన్ రెడ్డి, ముద్దసాని సురేష్, ముత్యాల పూర్ణ చందర్, రంగు మురళి గౌడ్, శ్రీనివాస్, శ్యామ్, చంద్ర శేఖర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ముచ్చటగా మూడోసారి గెలుపు కోసం

# గ్రామాల్లో విస్తృత ప్రచారం










**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి నేటి ఫోకస్‌న్యూస్-చారగొండ వెంకటేష్ నవంబర్ 14:**

అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది అచ్చంపేట నియోజకవర్గ గులాబీ నేతలు ప్రచార స్పీడులు పెంచి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ జోరుగా ప్రచారం కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అలుపెరగకుండా నియోజకవర్గంలోని అన్ని మండలాలతో పాటు గ్రామాలను విస్తృతంగా పర్యటిస్తూ ప్రచార స్పీడును పెంచారు. ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు, మహిళలు, యువకులు, పెద్దలు ఆదరాభిమానాలతో ఆదరిస్తూ ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు ఘన స్వాగతం పలుకుతూ, బ్యాండు భజంత్రీలతో, డీజే పాటలతో పాటు ప్రతి ఒక్కరు అర్షధ్వనాలు వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గువ్వల బాలరాజు గెలుపే తన లక్ష్యంగా ముందుకు వెళుతున్నారు. మంగళవారం చారకొండ మండలంలోని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజు జోరుగా ప్రచారం నిర్వహించారు. చారకొండ మండల పరిధిలోని, రామచంద్రాపురం, అగ్రహారం తండా, గైరాన్ తండా, శాంతిగూడెం, చారకొండ మండల కేంద్రంతో పాటు మర్రిపల్లి, తుర్కలపల్లి గ్రామాలలో నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు.

అచ్చంపేట ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచానని, పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించినట్లు పేర్కొన్నారు. ఒకప్పుడు గ్రామంగా ఉన్న చారకొండను మండల కేంద్రంగా ఏర్పాటు చేసినట్లుర్ వివరించారు. అచ్చంపేట అసెంబ్లీ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మరోసారి ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని ఓటరు మహాశయులను కోరారు. అచ్చంపేట గడ్డపై ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ కొట్టి గులాబీ జెండా ఎగరవేసే విధంగా ఎగరవేసే విధంగా ప్రజలు మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చేసి చూపెడతాన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నిర్మల విజెందర్ గౌడ్, పిఎసిఎస్ ఛైర్మెన్ జెల్లా గురువయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు ఎదిరే రవీందర్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు యాదయ్య, సర్పంచులు యాతం శారద శ్రీను, నరేష్ నాయక్, ప్రశాంత్ నాయక్, సర్దార్, శాంతి గూడెం సర్పంచ్ శ్రీను, రామ్ కొండ, నాయకులు రాజిరెడ్డి, దర్మారెడ్డి, నర్సిరెడ్డి, పసుల శ్రీను, , స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, మహిళలు తండోపతండాలుగా ప్రచారంలో పాల్గొన్నారు.

## ఆరు నూరైనా.. ఆరు గ్యారెంటీలు

# అమలు చేస్తాం

(మొదటి పేజీ తరువాయి..)

కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను 100 రోజుల్లో అమలు చేస్తామని అన్నారు. ఈ పాదయాత్రకు అతిథిగా ఏఐసిసి అధికార ప్రతినిధి షమా మహమ్మద్ హాజరయ్యారు. వారు గడప గడపకు తిరుగుతూ, మహిళలకు 2500 పెన్షన్, ఉచిత బస్ సౌకర్యం, గృహ జ్యోతి కింద 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తామని తెలిపారు.







## కాంగ్రెస్‌కి ఒక్క అవకాశం

# ఇవ్వండి: యశస్వినీరెడ్డి

**పెద్దవంగర (నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 14:**

మండలం కేంద్రం లోని పాలకుర్తి లో గెలిచేది కాంగ్రెస్ పార్టీయేనని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి యశస్వినీ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పోచంపల్లి, పడమటి తండ, రాజా మాన్సింగ్ తండాలతో పాటు పలు గ్రామాల్లో కాకిరాల హరిప్రసాద్, ముత్తినేని సోమేశ్వర్ రావు,పేదగాని సోమయ్య,ప్రవీణ్ రావు,మాజీ జెడ్పిటీసి కమలాకర్, వెంకన్న నాయక్, నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ నవంబర్ 30న జరగబోయేఎన్నికల్లో దయాకర్ రావుని అతని అహంకారమే ఓడిస్తుందని స్పష్టం చేశారు. ఓటమికి భయపడే ప్రభుత్వ సంక్షేమ పథకాలను నాకు ఓటేసిన వారికే ఇస్తానని చెప్పడం సిగ్గుచేటన్నారు.ఒక మంత్రి అయి ఉండి ఇలా మాట్లాడడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలన్నారు.రాచరిక పాలన కొనసాగిస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు.తనకు ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తానని వెల్లడించారు.ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త సైనికుడు లాంటివాడని ఎంతమంది దయాకర్ రావులు వచ్చిన ధైర్యంగా నిలబడి ఎదుర్కొంటారని ఉద్ఘాటించారు. కార్యకర్తలు ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని ఏ ఆపద వచ్చిన కంటికి రెప్పలా కాపాడుకుంటానని స్పష్టం చేశారు.ప్రతి కార్యకర్త ఒక సైనికుడిగా పార్టీ అధికారమే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రచారంలో స్పీడ్ పెంచిన గులాబీ నేతలు



## నల్లమల్ల లోతట్టు చెంచుపెంటలో

# కాంగ్రెస్ విస్తృత ప్రచారం

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ చారగొండ వెంకటేష్ నవంబర్ 14:**

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లోని లింగాల మండల పరిధి లో నల్లమల లోతట్టు ప్రాంతంలో ఉన్న అప్పాపూర్, బౌరాపూర్ చెరువు, పుల్లాయపల్లి చెంచుపె%శీ%టలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విస్తృత ప్రచారం చేశారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరోగ్య పథకాల గురించి చెంచుపేటలో ప్రతి గుడిసె గుడిసె తిరుగుతూ వివరించారు. ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీకి మీరంతా ఓటేసి అచ్చంపేట అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నాయకులు చెంచులతో కోరారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న అనంతరం చెంచుగుడాల్లో బ్రతుకుతున్న చెంచులు జీవితాలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారాయని కాంగ్రెస్ నాయకుడు తెలిపారు. మన బ్రతుకులు మారాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి తీరాలని చెంచుగూడెం లో ఉంటున్న చెంచుల దగ్గరికి వెళ్లి కులం కుశంగా వివరించారు. ఈ కార్యక్రమంలో చిర్ర రాములు తోపాటు మరి కొంతమంది పాల్గొన్నారు.



# తెలంగాణలో ప్రతి ఆడబిడ్డ పెళ్లికి కాంగ్రెస్ తల్లి కానుక

- స్థానిక అసెంబ్లీ అభ్యర్థి వంశీకృష్ణ విజయ జోరు ప్రచారం
- స్థానిక అసెంబ్లీ అభ్యర్థి వంశీకృష్ణ విజయ జోరు ప్రచారం
- పల్లె పల్లెలో వంశీకృష్ణకు ప్రజల నీరాజనం, ఘన స్వాగతాలు..పల్లె పల్లెలో వంశీకృష్ణకు ప్రజల నీరాజనం, ఘన స్వాగతాలు..



ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారగొండ వెంకటేష్ నవంబర్ 14:

అచ్చంపేట నియోజకవర్గ ప్రజలకు గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తన అహంకారపూరిత బెదిరింపులు, దౌర్జన్యాలతో అన్ని హామీలను మరిచిపోయిన గువ్వల బాలరాజు ఈ ప్రాంత ప్రజలు తమ ఓటు హక్కు ద్వారా తగిన బుద్ధి చెప్పి తీరాలని కాంగ్రెస్ పార్టీ అచ్చంపేట అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....గత పోయినా ఎన్నికల ప్రచారం లో హామీలిచ్చ, ప్రజలు నమ్మి నాన్ను గెలిపిస్తే, నేను వారిని కొడుతూ, తిడుతూ బెదిరిస్తూ, హామీలు మర్చిపోయ అంటున్నా గుండా బాలరాజు కు ప్రజలు బుద్ధి చెప్పి తీరాలన్నారు. అదేవిధంగా తెలంగాణాలో ఉన్న ప్రతి ఆడబిడ్డ పెళ్ళికి కాంగ్రెస్ తల్లి కానుక ఇస్తుందన్నారు. లక్ష రూపాయల నగదుతో పాటు తులం బంగార%శీ% ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మంగళవారం అచ్చంపేట నియోజకవర్గం స్తానిక అసెంబ్లి అభ్యర్థి కాంగ్రెస్ పార్టీ విజయ జోరు లింగాల మండలం లో మొదలైంది. అంబటిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు , యువకులు 200 మంది పైగా భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. గ్రామ ఎన్నికల ప్రచారంలో భాగంగా..... గ్రామ ప్రజలు భారీ ఎత్తున డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు ఘన స్వాగతం పలికారు. గువ్వల బాలరాజు వ్యవహారి శైలి నచ్చక, 10 సంవత్సరాలు అధికారంలో ఉండి అభివృద్ధి చేసింది లేదని, ఓట్లు వేసి గెలిపించిన ప్రజలను కొడుతూ, తిడుతూ, భయ భ్రాంతులకు గురిచేసి మభ్యపెట్టడం తప్ప మరొకటి లేదన్నారు. మా గ్రామాన్ని మండలం చేస్తానని మోసం చేశాడన్నారు. అదేవిదంగా బ్యాంక్ ఏర్పాటు చేస్తానని మోసం చేశాడు, కాలేజ్ కట్టిస్తా అని మోసం చేశాడు, బాలరాజు అంటే అన్ని మోసపు మాటలేనని, ప్రజలు గుర్తించాలన్నారు. రేపు జరబోయే ఎన్నికలలో గువ్వల బాలరాజును తరిమికొట్టి, మా స్థానిక నాయకుడిని గెలిపించి అసెంబ్లీ పంపుతాం అంటూ ప్రజలు ముక్తకంఠంతో తెలిపారు ప్రజలు ముక్త కంఠంతో తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నారాయణ గౌడ్. గ్రామ డిప్యూటీ సర్పంచ్ జనార్ధన్ ఆధ్వర్యంలో స్థానిక అసెంబ్లీ అభ్యర్థి డా.వంశీకృష్ణ, రాష్ట్ర పార్టీ నాయకులు రంగినేని శ్రీనివాసులు రావ్ సమక్షంలో సాధారణంగా కండువాలు కప్పుతూ పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. హస్తం గుర్తుకే మన ఓటు, పోలింగ్ తేది: నవంబర్ 30న. మన బిడ్డల బంగారు భవిష్యత్ కోసం ప్రతి ఒక్కరుహస్తం గుర్తుకు ఓటుబి బివేయండి అని ఓటర్లను కోరారు. అచ్చంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్టి డా.చిక్కుడు వంశీకృష్ణ గెలిపించండి అన్నారు.





## 'సెయింట్ మేరీస్'లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



ఉమ్మడి మెదక్ జిల్లా (నేటి పోకస్‌న్యూస్) -బామిని రఘుపతి

సదాశివపేటలోని సెంట్ మేరీస్ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఫాదర్ రాబర్ట్ %వీ=ఖీ +వీ% శ్రీనివాసన్ పాల్గొన్నారు వివిధ ఆటల పాటలలో గెలుపొందిన విద్యార్థి విద్యార్థులకు %వీ=ఖీ +వీ% శ్రీనివాసన్ బహుమతులు అందించారు. విద్యార్థులకు చదువుతోపాటు వివిధ ఆటలలో పాటలలో శిక్షణ ఇస్తున్నామని ఫాదర్ రాబర్ట్ తెలియజేశారు మధ్యాహ్నము ఉపాధ్యాయులు విద్యార్థులకు క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పేరెంట్స్ విద్యార్థులందరూ పాల్గొనడం జరిగినది.





## ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలిన పార్టీ శ్రేణులు

తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 14:

పట్టణ కేంద్రం లోని మహబూబాబాద్ రోడ్ లో బిఆర్ఎస్ పార్టీ తలపెట్టిన ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయడానికి పదకొ%శీ%డవ వార్డు అధ్యక్షుడు రెడ్డబోయిన మహేష్ అధ్యక్షతన వార్డు కౌన్సిలర్ కర్నే నాగజ్యోతి- నాగరాజు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు,మహిళలు,యూత్ నాయకులు ప్రజలు సభకు పెద్ద ఎత్తున ర్యాలీగా తరలివచ్చి సభను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ఎన్నికల ఇన్చార్జి గడ్డం ఉదయ్, బిఆర్ఎస్ 11వ వార్డు ప్రధాన కార్యదర్శి మండల సోమన్న, రెడ్డబోయిన అశోక్, సీనియర్ మహిళ నాయకురాలు మడిపెద్ది సైదమ్మ, సమ్మక్క, ఇండ్ల సమ్మక్క, రజిత, రాణి, పద్మ, మంజుల, ముఖ్య నాయకులు భైరబోయిన వెంకటయ్య. ఫైండ్ల వెంకటయ్య, మడిపెద్ది భద్రయ్య సోమసుందరం,వెంకన్న, శ్రీను, అశోక్, రామన్న, రమేష్, సోమన్న,వేణు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





